

# ఆకాశవీధిలో

శ్యామల

"ఆకాశ వీధిలో హాయిగా తిరిగేవు
దేశ దేశాలన్నీ తిరిగి చూసేవు —"

భానుమతి 'మేఘమాల' ను ఉద్దేశించి పాడినా, ఆ పాట నాకు కూడా వర్తిస్తుం దనిపించింది. అవును మరి, నా ఉద్యోగం విమానాలలో... నేనొక 'ఏర్ హోస్టెస్'ని!

మధురమైన ఆ పాట వింటూండగా తలుపు తట్టిన శబ్దమయింది.

"టక్...టక్.. టక్..."

అలా తట్టేది ఎవరో నాకు తెలుసు. జాక్!

"కమిన్" పిలిచాను. పైలట్ యూనిఫారమ్‌కి హుందాగా ఉన్నాడు జాక్.

ఆ రాత్రి బొంబే నించి న్యూయార్క్ వెళ్లే విమానంలో జాక్ కో-పైలట్‌గా, నేను ఏర్ హోస్టెస్‌గా వెళ్తున్నాము. ఏయిర్ పోర్ట్‌కి వెళ్తూ నన్ను పికప్ చేసుకోవటానికి వచ్చాడు జాక్.

"నేను రెడీ" అంటూ హాండ్ బాగ్ చేతిలోకి తీసుకున్నాను.

నా దగ్గరగా వచ్చి అడిగాడు జాక్, "ఏ బాబు సిద్ధమయిందా మోహనా ?"

చాలా రోజులుగా తనను పెళ్లి చేసుకోమని అడుగుతున్నాడు జాక్. నేనే ఎటూ తేల్చుకోలేకుండా ఉన్నాను.

"ప్లీజ్. జాక్, ఇప్పుడు కాదు! న్యూయార్క్ నించి రాగానే చెప్తానుగా... సరే..." అభ్యర్థనగా అన్నాను.

కార్లో ఇద్దరం మౌనంగానే ఉన్నాము.

నా తల్లి అమెరికన్, తండ్రి ఇండియన్. ఇద్దరూ పెళ్లయినాక ఇండియాలోనే స్థిరపడ్డారు. రెండేళ్ళ క్రితం 'ఎయిర్ ఇండియా'లో నాకు ఉద్యోగం వచ్చింది. బొంబేలో ఉండటం, ఉద్యోగరీత్యా ప్రపంచమంతా తిరగటం, అప్పుడప్పుడు శెలవ పెట్టుకొని మద్రాసులోని అమ్మ, నాన్నల దగ్గరకు వెళటం — అంతా బాగానే ఉంది. బోలెడంత డబ్బు, గ్లామర్, సరదా — ఉత్సాహంగా గడిచిపోతున్నాయి రోజులు.

ఇప్పట్లో పెళ్లి చేసుకోవాలనే ఉద్దేశంతో లేని నన్ను జాక్ ప్రేమించాడు. పెళ్లి చేసుకోమని అడుగుతున్నాడు. నాకు జాక్ అంటే ఇష్టమే కాని, జీవితంలో సెటిల్ అవటం గురించే ఆలోచనగా ఉంది!

జాక్ అందగాడు.

మంచి ఉద్యోగంలో ఉన్నాడు.

నేనంటే ఎంతో యిష్టం.

కాని పెళ్లి చేసుకుంటే ఈ ఉద్యోగం మానివేయాలి. ఇల్లు, భర్త, పిల్లలు ఈ బాధ్యతలతో మునిగిపోవాలి. అది నచ్చటం లేదు నాకు. జీవితమంతా అవివాహితగా ఉండాలని నాకేం లేదు. కాని ఇంకా కొన్నాళ్ళు — ఇంకో రెండు మూడేళ్లు — ఇలా 'కేర్' ఫ్రీ గా ఉంటే బాగుంటుందేమో! కాని ఉద్యోగంపట్ల నా సరదా తీరే వరకు జాక్ వేచి ఉంటాడా? అట్లా ఉండమని అడగటం న్యాయం కాదు!

అప్పుడు మరొకరిని పెళ్ళి చేసుకొని — ఉహూ, ఆ ఐడియా కూడా బాగుండలేదు! నా హృదయ తంత్రులను మొదటిసారిగా మీటింది జాక్... ఎందుకో భర్తగా అతన్నే ఊహించుకోవాలని పిస్తుంది.

ఆలోచనలు తెగనేలేదు. కారు ఆగింది. దిగేముందు, "జాక్, ప్లీజ్ అట్లా ముభావంగా ఉండకు. న్యూయార్క్ నించి వస్తూనే నా నిర్ణయం చెప్పేస్తాను ... నిజంగా!" అన్నాను.

నా చేతిని నొక్కుతూ నవ్వాడు జాక్.

"శిల్పీ, మోహనా, నాకేం కోపంలేదు. నీకు కావలసినంత టైం తీసుకొని ఆలోచించుకొనే చెప్పు!"

మనసు తేలికయింది నాకు "ఆల్ రైట్" అని విమానాశ్రయంలోనికి నడిచాను.

* * *

ఎయిర్ ఇండియా వారి విమానం బొంబే — న్యూయార్క్ ట్రిప్‌కి సిద్ధంగా రన్‌వే పైన ఉన్నది. కెప్టెన్ సిన్హా పైలట్, జాక్ బెనెట్ కో — పైలట్ రావ్ ఫస్ట్ ఆఫీసర్ కాక్‌పిట్‌లో ఉన్నారు. పాసింజర్లు సీటలో కూర్చుంటున్నారు. ఎయిర్ హోస్టెస్ సిల్వియా ఫస్ట్‌క్లాస్ కాబిన్‌లో ఉంది. మరొక ఎయిర్ హోస్టెస్ నళిని ఎకానమీ క్లాస్ కాబిన్‌లో హడావిడిగా తిరుగుతున్నది, అందరినీ సర్దుతూ, లెక్క పెడుతూ. నేను ఎంట్రెన్స్ వద్ద నిలబడి ఉన్నాను, ప్రయాణీకులకు స్వాగతం చెప్తూ చిరునవ్వు ముఖం చూసుకొని లోపలికిరాబోతూ, ఊరికే అలా వెలుపలికి దృష్టి సారించాను.

# ఆకాశ వీథిలో

దూరాన్నించి పరిగెత్తుతూ వస్తున్నారు ఒక యువతి, ఒక యువకుడు చేతిలో బాగ్స్‌తో. విమానంలోకి ఎక్కటానికిగాను వేసిన నిచ్చెనలను తీసివేస్తున్న వాళ్ళను వారిస్తూ, "ఎవరో వస్తున్నారు, ఆగండి" అన్నాను.

వాళ్ళిద్దరూ వరుగువలనరొప్పుతున్నారు. విమానంలోనికి అడుగు పెట్టగానే అలుపు తీర్చుకోవటానికా అన్నట్లు ఆగారు ఓ నిమిషం. ఆ అమ్మాయి, అబ్బాయి కూడా టీనేజర్స్ లాగా ఉన్నారు. 18, 19 ఏళ్ళుంటాయేమో, అంతే. ఆమె ఆసక్తిగా విమానం లోపల చూస్తున్నది. విమానం ఎక్కటం ఇదే మొదటిసారి కాబోలు, అనుకున్నాను. అతను చిరునవ్వుతో "థాంక్యూ, మిస్" అన్నాడు.

"యూ ఆర్ వెల్‌కమ్" నవ్వుతూ జవాబు ఇచ్చాను

'నో స్మోకింగ్' లైటు వెలిగింది ప్లేన్‌లో. వెంటనే సీటు బెల్ట్స్ కట్టుకొమనే సందేశం కూడా వెలిగింది.

విమానం 'రన్ వే' పైన నడుస్తూండగా మైక్‌లో చెప్పసాగింది సిల్వియా, "కెప్టెన్ సిన్హా అండ్ క్రూ తరపున మీకందరికీ సుస్వాగతం..." తర్వాత సిల్వియా 'ఆక్సిటన్ మాస్క్స్' మొదలైన వాటిని విమర్శ స్థితిలో వాడటం గురించి వివరిస్తుంటే నేను నళిని 'డిమాన్‌స్ట్రేట్' చేశాము. ఆపైన ముగ్గురమూ సీట్లలో కూర్చొని బెల్ట్స్ కట్టుకున్నాము.

రన్‌వే పైన కొంతసేపు పడిచాక వేగం పుంజుకొని పైకిలేచింది విమానం. ఫ్లైట్ లెవెల్ స్టెడీ అవుతూనే 'నో స్మోకింగ్' లైటు ఆరిపోయింది. బెల్టులు విప్పేసి లేచాం ఎయిర్ హోస్టెస్‌లం అంతా. ఫస్ట్‌క్లాస్ పాసింజర్లకు సర్వ్ చేయటం, మమ్మల్ని సూపర్‌వైజ్ చేయ్యటం సిల్వియా బాధ్యత. నేను, నళిని 'ఎకానమీ' లోని ప్రయాణీకులకు సర్వ్ చేయటం, వాళ్ళ అవసరాలు చూడటం చేయాలి. కాఫీ, టీ, హాట్ డ్రింక్స్ ఉన్న ట్రే తీసుకొని ఒక్కొక్క వరుస వద్ద ఆగి ఎవరికి కావలసినవి వాళ్ళకి అందించసాగాను. నళిని లోపల మరొక ట్రే సర్దుతున్నది.

"మీరేం తీసుకుంటారు?" మర్యాదగా అడిగాను ఒక సీటులోని యువతిని. ఆమె జవాబివ్వకుండా చిరునవ్వుతో నా వైపు చూసింది. సడెన్‌గా గుర్తించాను, చివరి నిమిషంలో విమానం ఎక్కిన స్త్రీ ఈమేనని.


మరొక సారి అదే ప్రశ్న అడిగాను. అలాగే రెప్ప వాల్చకుండా చిరునవ్వుతో చూస్తున్నది. ఆ చూపు, ఆ నవ్వు నాకు అర్థంకాలేదు. ఎందుకో కొంచెం భయమనిపించింది! కాని భయపడకుండా ఉండటమనేది ఎయిర్‌హోస్టెస్ శిక్షణలో ఒక ముఖ్యాంశం. అయినా ఇప్పుడు భయపడేందుకేమున్నది?!

రెండు నిమిషాలాగి "జిన్ ఉందా?" అంది. ఆమె స్వరం తీయగా, వినసొంపుగా ఉంది.

"ఉంది... కాని హాట్ డ్రింక్స్‌కి పే చేయవలసి ఉంటుంది" అని ధరల వివరాలు చెప్పాను. ఈమె వద్దనే చాలా సమయం గడిచిపోతున్నదని మనసులో విసుగ్గా ఉంది.

అంతలో ఆమె ప్రక్కనున్న యువకుడు లేచి నిల్చున్నాడు. "మిస్, కొంచెం జరుగుతారా?" అన్నాడు. వాష్ రూమ్‌కి వెళ్ళడానికి కాబోలనుకొని తొలగి, దారి యిచ్చాను. అతను, ఆ యువతిని దాటుకొని నా ప్రక్కకు వచ్చి, సడెన్‌గా జేబులోనించి పిస్టల్ తీశాడు.

"మాట్లాడకుండా నేను చెప్పినట్లు చెయ్యి!" స్వరం నెమ్మదిగా ఉన్నా, కఠినంగా ఉంది.



నాకు ఒళ్ళంతా చెమటలు పోయ సాగయి. గుండె వేగంగా కొట్టుకుంటోంది.

చుట్టుప్రక్కల కూర్చున్న ప్రయాణీకులంతా ఆ పిస్టల్ని చూశారు; అతని మాటలూ విన్నారు. కొందరు స్టన్ అయి పట్నే కూర్చుండిపోతే, మరి కొందరు గొడవ గొడవగా లేచి నిల్చున్నారు.

మెరుపులా ఆ యువతి లేచి నిల్చుంది. ఆమె చేతిలోనూ పిస్టల్ ఉంది.

"అందరూ కూర్చోండి! నోరెత్త వద్దు!" కీచుగా అరిచింది.

చేతిలోని పిస్టల్‌కి ఎంత విలువో! మరు నిమిషంలో అంతా ఆమె ఆజ్ఞ పాటించారు.

"నీ పేరేమిటి?" అడిగాడతను.

"మోహన" తడారిపోతున్న గొంతుతో

దీని తెలుపుచేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి:

# సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు మరే ఇతర డిటర్జెంట్ బిళ్ల లేదా బార్ కంటే తెలుపు




ప్రతిసారీ క్రమం తప్పకుండా సూపర్ రిన్ వాడి మీ బట్టలు మరింత తెల్లగా ఎలా అవుతాయో చూడండి. మరే ఇతర డిటర్జెంట్ బిళ్ల లేదా బార్ కంటే ఎంతో తెల్లగా ఉతుకుతుంది సూపర్ రిన్. ఎందుకంటే, సూపర్ రిన్‌లో ఉంది ఉత్తమమైన తెలుపుచేసే శక్తి. దీని తెలుపు చేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి.




## మరే ఇతర డిటర్జెంట్ బిళ్ళ లేదా బార్ కంటే మరింత తెలుపు చేసే శక్తి

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పాదన.

లింటాస్—RIN. 34-203 TL (RR)

SARASWATA NIKETANAM
VETAPALEM
ON

అదుపులోకి తెచ్చుకుంటూ చెప్పాను. నా మనసులో ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి. ఈ టీనేజర్స్ ఇద్దరూ ఇంతటి విమానాన్ని, ఇందరు ప్రయాణీకులని గుప్పిట్లో పెట్టుకుంటుంటే చూస్తూ ఊరుకోవటమేనా? ఏంచేయాలి? పిస్టల్స్ కాక మరేదైనా మందుగుండు సామగ్రి వాళ్ళ వద్ద ఉన్నదా? వాళ్లకు అసలేం కావాలి?

"మోహనా, వెనక్కి తిరుగు!"

మౌనంగా వెనుదిరిగాను. నా మెడ పైన చల్లగా పిస్టల్ తగులుతున్నది.

"ముందుకి పదు!"

నడిచాను.

"ఊఁ, కాక్‌పిట్ లోకి — పైలట్స్‌వద్దకు తీసుకువెళ్ళు!"

ఆ అమ్మాయి పిస్టల్‌తో ప్రయాణీకులను బెదిరించి అక్కడి పరిస్థితిని తన అదుపులో ఉంచుకుంటున్నట్టున్నది. నేను ఫస్ట్‌క్లాస్ కాబిన్‌లోనించి కాక్‌పిట్‌లోకి నడిచాను. నా వెనకే పిస్టల్‌తో అతను.

ఫస్ట్ క్లాస్‌లోని పాసింజర్లు అంతా ఎమ్మల్ని విస్మయంగా చూశారు. కాని ఏం మాట్లాడలేదు.

సిన్హా, జాక్ ఏవేవో మెషీన్స్ ముందర కూర్చొని వున్నారు తలపైగా చెవుల మట్టూ ఇద్దరికీ 'హెడ్ ఫోన్స్' ఉన్నాయి.

వాళ్ళ వెనకగా కూర్చొని వున్నాడు రావ్. ముందర పరిచి ఉన్న ఏవో చార్ట్స్ పరిశీలిస్తున్నాడు. అతనే ముందుగా మమ్మల్ని చూశాడు!

"వాట్ ది హెల్..." వాక్యం పూర్తి చేయనేలేదు. పరిస్థితి అర్థం చేసుకున్నాడు. "ఆహో, హైజాకింగ్!" తేలికగా అన్నాడు ఈల వేస్తూ.

ఆ తేలికగా అనటం, ఈల వేయటం అంతా నటనే. నాకు తెలుసు. ఎలాంటి ఎమర్జెన్సీలో కూడా ధైర్యం కోల్పోరాదని, కనీసం కోల్పోయినట్లు కనిపించరాదని ప్రతి పైలట్‌కీ నేర్పిస్తారు.

ఆ మాటలకు తల త్రిప్పాడు జాక్. "హలో, మోహనా... నీ ఫ్రెండ్‌కి ఏం కావాలి?" అతి సామాన్యంగా అడిగాడు. నా 'ఫ్రెండ్'ట! అటువంటి పరిస్థితిలోనూ నవ్వొచ్చింది నాకు. అతని చేతిలోని పిస్టల్‌ని, ఆ పిస్టల్ ఎదురుగా ఉన్న నన్ను చూసినా, దాని అర్థం గ్రహించినా, వింత మామూ

# ఆకాశ వీథిలో

లుగా మాట్లాడుతున్నాడు! జాక్, నీవు మంచి నటుడివి!!

సంభాషణ అంతా వింటున్నా, కంట్రోల్స్ పైనించి చూపు మరల్చలేదు సిన్హా; నోరు విప్పలేదు.

నా వెనకనించి ఆ యువకుడు కటువుగా అన్నాడు "నా పేరు దిలీప్... ఈ విమానం న్యూయార్క్ వెళ్తున్నది, అవునా?"

## వంటలు

### బనానా బన్

1 కప్పు మైదా, 1 కప్పు చక్కెర, సోడాపొడి 2 చిటికెలు బాగా కలపాలి. ఇందులోకి 2 టేబిల్‌స్పూన్ల పాలు, ఒక అరటి పండు వేసి పిసికి కలపాలి. 3, 4 గంటలు నానాక, నిమ్మకాయంత పిండితో అర అంగుళం మందాన బిళ్ళలుగా అరచేతితో వత్తి, పెనం మీద సన్నసెగన వాయకు 3, 4 చెమ్చాల నెయ్యివేసి కాల్చాలి. పెనం మీద మూతపెట్టాలి. ఒక ప్రక్కన ఎర్రగా కాలాక, వేరేవైపు తిప్పికాల్చాలి. చాకుగానీ, స్టీలుపుల్లగానీ గుచ్చితే పిండి అంటకుండా ఉంటే సరిగ్గా కాలినట్లు. 2, 3 రోజులు నిలవ ఉంటాయి.

### కారా బన్

కప్పు మైదా, చిటికెడు సోడాపొడి, అర కప్పు పెరుగు, ముద్దగా కలపాలి. సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కొత్తిమీర, కరేపాకు వేసి నాననివ్వాలి. మిగతా అంతా బనానాబన్ లాగే కాల్చాలి.

— పి గిరిజ

"అవును" అన్నాడు జాక్.

"ఇప్పుడు ఎక్కడున్నాం మనం?"

"స్పెయిన్ చేరుతున్నాం" క్లుప్తంగా చెప్పాడు సిన్హా.

"విమానాన్ని వెనక్కి తిప్పి మద్రాసు పోనివ్వండి!" ఒక నిమిషం ఆగి అన్నాడు దిలీప్.

దిలీప్ వైపే చూస్తున్నాడు రావ్—ఎలుక కన్ను వైపు పిల్లి చూస్తున్నట్టు—అవకాశం కొరకు!

"యంగ్ మాన్, బొంబేనించి మద్రాసు వెళ్ళటానికి ఇంత కష్టపడాలా? న్యూయార్క్ వెళ్ళే విమానం ఎక్కి, దానిని స్పెయిన్‌వరకు పోనిచ్చి, ఇప్పుడు మద్రాసుకి వెళ్ళమనటంలో ఏమయినా సెన్స్ ఉందా? నో, థాంక్స్, మరేదయినా చెప్పు!" నవ్వుతూ అన్నాడు జాక్.

జాక్ తనను హేళన చేస్తున్నాడనుకున్న దిలీప్‌కి కోపం వచ్చింది. "డోంట్ టాక్ టూ మచ్! ఈ అమ్మాయి, మోహన- నా పిస్టల్ గుండుకి ఏ క్షణాన్నయినా గురి కావచ్చునని మరిచిపోవద్దు!"

"మరిచిపోలేదు మిస్టర్. అసలు మద్రాసుకి ఎందుకు వెళ్ళాలో, నీ ఉద్దేశం ఏమిటో చెప్తే బాగుంటుంది కదూ?" ఏదో రకంగా సంభాషణలో పెట్టి, అతన్ని లొంగదీసుకొనే అవకాశం కొరకు జాక్ చూస్తున్నాడని నాకు అర్థమయింది.

"అవన్నీ మీకు అనవసరం. విమానాన్ని వెనక్కి త్రిప్పి, మద్రాసులో దింపండి! ఒకే ఒక్క నిమిషం టైమిస్తున్నాను. ఆ తర్వాత ఈ మోహన ప్రాణాలతో ఉండదు!"

నాకెందుకో భయం వేయటం లేదు. ఆ కాక్‌పిట్‌లో సిన్హా, జాక్, రావ్‌ల మధ్య వాళ్ళ రక్షణలో ఉండగా ధైర్యం అనిపిస్తున్నది. ముఖ్యంగా జాక్ ఉ.. అతను నాకేం కాకుండా చూసుకుంటాడు. జాక్... జాక్ ఈ ప్లేన్‌కి ఏం కాకూడదు ... నీకు ఏం కాకూడదు...నీవు నాకు కావాలి ... నాలో జాక్ పట్ల ఇంత స్పందన ఉందని ఇంత వరకూ నాకే తెలియదు.

సిన్హా ఏవేవో మీటలు నొక్కాడు.

"ప్లేన్ కోర్స్ మారుస్తున్నాను. మీరడిగినట్టే మద్రాసు వెళ్తున్నాం" అన్నాడు.

అంతలోనే ఆ అమ్మాయి కూడా అక్కడికి వచ్చింది. చేతిలోని పిస్టల్‌ని అందరూ స్పష్టంగా చూసేటట్టు పట్టుకొని, "దిలీప్, చెప్పినట్టు చేస్తున్నారా వీళ్ళు? ఏదయినా ట్రబుల్ ఇస్తున్నారా?" అంది.

"నో ట్రబుల్, రాణీ" అన్నాడు దిలీప్

నేను కదలబోయాను చిన్నగా. చటు

ట్యాక్ భుజంలోకి గోళ్ళు దిగేటంత గట్టిగా పట్టుకున్నాయి. "కదలకు!" అన్నాడు కటువుగా.

పిన్నా నిజంగానే విమానాన్ని హైజాకు చేస్తున్నారా, లేక కేవలం నటనా అనుకున్నాను. అదే సందేహం దిలీప్‌కి కూడా కలిగినట్లుంది.

"మద్రాసు కంట్రోల్ టవర్ తో మాట్లాడి, 'ఔట్ పర్మిషన్' తీసుకొని వెళ్ళాలి కదూ?" అనుమానంగా అడిగాడు.

"ఇప్పటికే చేశాను ఆ పని" అన్నాడు పిన్నా.

"నేను వినలేదు."

"హైజాక్ జరిగినపుడు నీవు బెదిరింపులో ఉన్నావు, అప్పుడు మాట్లాడాడు" అన్నాడు జాక్.

"మరోసారి మాట్లాడండి!" దిలీప్ ఆజ్ఞాపించాడు.

పిన్నా ఏవో మీటలు నొక్కాడు. కొన్ని బల్బులు వెలిగాయి.

"మే డే - మే డే -" అన్నాడు మైక్రో ఫోన్‌లో. అదొక ఎమర్జెన్సీ సిగ్నల్. తర్వాత దిలీప్‌తో, "నువ్వు మాట్లాడుతావా? నమ్మకం కుదురుతుంది" అన్నాడు.

ఉత్సాహంగా ముందుకి వంగాడు దిలీప్.

నేను కొంచెం ప్రక్కకి తప్పుకున్నాను.

అదే క్షణాన జాక్ దిలీప్ పైకి లంఘించి, క్రింద పడేశాడు.

ఏమయిందో రాణికి అర్థమయ్యేలోపున రాణి చేతిలోని పిస్టల్ లాక్కొన్నాడు.

అప్పటినుంచి వాళ్ళిద్దరినీ స్వాధీనపరచు కోవటం మాకు కష్టం కాలేదు. పిస్టల్స్ తప్ప వారివద్ద మారణాయుధాలు లేవు.

ఫస్ట్ క్లాస్ కాబిన్‌లో ఖాళీ సీట్లు చాలా ఉన్నాయి. వాళ్ళని అక్కడ సీట్లకి కట్టేసి కూర్చోబెట్టాక జాక్ మైక్‌లో ప్రయాణీకులకు చెప్పాడు— ఆ యిద్దరినీ లొంగదీసుకున్నామని, ఎవరూ భయపడవలసిన అవసరం లేదని, విమానం మామూలుగా వెళ్ళవలసిన రూట్‌లోనే వెళ్తుందని. ప్రయాణీకులలో రిలీఫ్, మా సిబ్బందిలో విజయగర్వం కనిపిస్తున్నాయి.

మామూలుగా పనిలోకి వెళ్ళబోతే సిల్వియా, వలిని వారించారు. "మోహన్, నీవు అప్‌సెట్ అయి వుంటావు! రెస్ట్ తీసుకో" అంటూ వచ్చినా నొక ఒక ఖాళీ ఫస్ట్ క్లాస్ సీటులో కూర్చోబెట్టారు. వేడి కాఫీ యిచ్చారు. ఆ తర్వాత, 'విమానం దిగేంత వరకు నీవు ఇక్కడినించి లేవకు' అని చెప్పి వాళ్ళ పనులు చూసుకోసాగారు.

నా ఎదురుగా కూర్చొని ఉన్నారు రాణీ, దిలీప్. రాణి తీక్షణంగా ఆలోచిస్తున్నది. దిలీప్ ముఖంలో అంతులేని దిగులు కనిపిస్తున్నది.

ఉన్నట్లుండి అడిగింది రాణి "మమ్మల్ని ఇప్పుడేం చేస్తారు?"

"ఈ ఫ్లైట్‌కి మొదటి స్టాప్ బెంగుళూరు. అక్కడి ఎయిర్ ఇండియా ఆఫీసులో మిమ్మల్ని అప్పగిస్తారు" అన్నాను.

నాకెందుకో వాళ్ళని, ఆ చిన్నపిల్లలని చూస్తుంటే కోపం రావటం లేదు. జాలి వేస్తున్నది. ఎందుకు ఈ పనికి తలపడ్డారో తెలుసుకోవాలని ఉంది.

కాస్సేపు మౌనంగా గడిచింది.

నెమ్మదిగా అన్నాడు దిలీప్ "మిస్టర్ మోహన్! ఆ పిస్టల్స్‌లో తూటాలు లేవంటే నమ్ముతారా?"

ఆశ్చర్యంగా చూశాను.

"అవును! మా ఉద్దేశం ఎవరినీ చంపాలని కాదు."

"ఎందుకీ పని చేశావు దిలీప్?" అడిగాను.

"అంతా చెబుతాను. అర్థం చేసుకోగలరో లేదో. నిరంజనరావు గారి పేరు విన్నారా ఎప్పుడయినా?"

"ఆయన ఒక రాజకీయ నాయకుడు కదూ?"

"అవును, ఆయన కొడుకుని నేను."

విస్మయంగా అడిగాను, "నిరంజనరావుగారి వారసుడివి విమానాన్ని హైజాక్ కదూ?"

తలూపాడతను. "ప్రఖ్యాత పొలిటికల్ లీడర్ నిరంజనరావు గారి ఏకైక పుత్రుడిని నేను." అతని మాటల్లో ఏదో కసి తొంగి చూస్తున్నది. "కాని నా అందరిలాగే అమ్మా నాన్నల ఒడిలో పెరగటం, ఆడుకుంటూ వాళ్ళని చూడటం తప్ప నాకా వాళ్ళతో అంతగా పరిచయం లేదు!"

"అదేమిటి?!"

"అవునండి! అమ్మకి మీటింగ్స్! నాన్నకి మీటింగ్స్! ప్రేమంటే అనేక సెమినార్లలో, శతదినోత్సవాలలో మాట్లాడటం... ఆయన ప్రేమ దొరికినప్పుడు సంఘసేవ చేస్తూంటారు... ఒకరితో ఒకరు మాట్లాడుకోవటానికిగానీ, కొడుకు మంచిచెడ్డలు చూడటానికిగానీ వాళ్ళకి తీరిక ఏదీ?" ఏదో ఆలోచనలో ఉండిపోయాడు కాస్సేపు. తర్వాత తిరిగి చెప్పసాగాడు, "నేను కేవలం సగటు విద్యార్థిని. ఆటల్లో, పాటల్లో, చదువులో— ఎందులోనూ పెద్దగా పైకి రాలేకపోయాను. ప్రయత్నించినా. ప్రతివాళ్ళు 'ఏమోయ్, మీ అమ్మ, నాన్న అంతటి ప్రఖ్యాత



# ఆకాశవీధిలో

పొందారు. నీవు ఇంత సీరియస్‌గా ఉన్నావు?" అంటుంటే నాకు ఎట్లా వుంటుందో ఆలోచించండి! నాపట్ల తల్లిదండ్రులకు ప్రేమ లేదు... ప్రతి వ్యక్తీ వాళ్ళతో పోల్చి నన్ను కించపరచటమే! ఎప్పుడయినా అమ్మకీ, నాన్నకీ నా విషయం గుర్తు వచ్చినపుడు "మాకు నీవంటి మామూలు కుర్రవాడు ఎలా కలిగాడో" అన్నట్లు మాట్లాడితే నాకు ఎంత బాధ కలుగుతుంది! అన్నిటికీ మించి నేను ప్రేమించిన సుధ, 'నీవూ ఏదయినా గొప్ప పని చెయ్యి, అప్పుడు ఆలోచిస్తాను నిన్ను ప్రేమించే విషయం!' అని నిరసిస్తే నా మనసేమవుతుంది?

"ప్రేమ కొరకు తపిస్తున్న నేను సుధ తృణీకారాన్ని సహించలేక పోయాను. ఏదయినా 'గొప్పపని' చేసి లోకానికి, ముఖ్యంగా సుధకు చూపించాలని సంకల్పించాను. చిన్ననాటి నుంచి నా స్నేహితురాలయిన రాణితో సంప్రదించాను.

డబ్బుండీ నేను దురదృష్టవంతుడినయితే, పేదరికం వలన కలిగిన దురదృష్టం రాణిది. ఆమె తల్లికీ, తండ్రికీ రోజంతా శ్రమించినా కుటుంబం కడుపు నింపటం కష్టమయిపోతుంది. చదువు మానేసి పెళ్ళి కోసం ఎదురు చూస్తూ, రొమాంటిక్ నవలలు, అడ్వెంచర్ నవలలు చదువుతూ కాలం గడుపుతున్న రాణి నా ప్లాన్‌కి వెంటనే ఉత్సాహంగా సమ్మతించింది.

...అమ్మ, నాన్నల ఇన్‌ఫ్లుయెన్స్‌తో, వాళ్ళకు తెలియకుండానే పాస్‌పోర్ట్స్, విజిటర్స్ వీసాలు, టెల్ అవీవ్ వరకు టికెట్స్ సంపాదించాను."


"దిలీప్, ఈ విధంగా పట్టుబడి పోతానని ఆలోచన నీకు రాలేదా?"

'రాలేద'న్నట్లు విచారంగా తల త్రిప్పాడు దిలీప్. "మద్రాసుకి ప్లేన్ తిరిగి వెళ్తుందనుకున్నాను. నేనంటే ప్రేమ ఉన్నా లేకపోయినా, వాళ్ళ కొడుకు పేరు ఈ విధంగా పేపర్లలోకి రావటం అమ్మ నాన్నల ప్రతిష్ఠకు దెబ్బ కదా! అందువలన మద్రాసు చేరాక వాళ్ళు ఏదో విధంగా తమ ఇన్‌ఫ్లుయెన్స్‌తో కేస్ అవకుండా, ఆట్టే గొడవ జరగకుండా చేస్తారనుకున్నాను. టెల్ అవీవ్ నించి మద్రాసుకి పంపించమని ఎయిర్ ఇండియా ఆఫీసుకో వాళ్ళకి మేం చెప్పచెప్పగలిగితే, ఇప్పటికయినా గొడవ కాకుండా బయటపడవచ్చునని ఆశగా ఉంది..."

నేనేమీ జవాబు చెప్పలేను. నిజానికి వాళ్ళను ఏం చేస్తారనేది నాకూ సరిగా తెలియదు.

"ఈ 'హైజాకింగ్ ఐడియా' మనసులో ఉన్నపుడు, ప్లేన్ నేనున్నపుడు బ్రహ్మాండమైన సాహసకృత్యంగా అనిపించింది... కాని నిజంగా చేస్తున్నపుడు మాత్రం, నాకేం నచ్చలేదు... ఇప్పుడు వెనక్కి తిరిగి ఆలోచిస్తే ఎంతో తప్పుగా తోస్తున్నది... అమ్మ, నాన్నల పేరు చెడకుండా ఏ శిక్ష విధిస్తే దాన్ని స్వీకరించటానికి నేను రెడీ—" దిలీప్ స్వరం నీరసంగా ఉంది.

అంత వరకు మౌనంగా వింటున్న రాణి "అలా నీరసపడకు, దిలీప్. నాకు గతించిన మాటలు గుర్తువస్తున్నాయి డమిట్, కథ అర్థం తిరిగింది!" అంటూ నవ్వింది.




అటువంటి పరిస్థితిలోనూ హాస్యాన్ని చూడగలుగుతున్న ఆ అమ్మాయిని మెచ్చుకోకుండా ఉండలేకపోయాను.

"దటీజ్ ది రైట్ స్పిరిట్!" అన్నాను.

దిలీప్ అట్లాగే దిగులుగా చూస్తున్నాడు "సుధ నన్ను కాదనకపోతే నేను ఈ పనికి దిగేవాడిని కాదు...నిన్ను దింపేవాడినీ కాదు రాణీ!".

"నీకేం తెలియదు దిలీప్. ప్రేమించటం కన్న ప్రేమింపబడటంలో ఆనందం ఎక్కువ ఉన్నదని గ్రహించలేక పోతున్నావు..." రాణి మాటలకు అర్థం వెంటనే బోధపడలేదు కాని, ఆమె కళ్ళలోని ఏదో ఆరాధన మాత్రం అర్థమయింది నాకు.

ఆ తర్వాత ... న్యూయార్క్‌లో దిగి అక్కడ ఉండవలసిన రెండు రోజులకుగాను మా కొరకు ఏర్పాటు చేసిన హోటల్‌కి వెళ్ళాము. స్నానపానాలయినాక అందరం — నేను, సిల్వియా, పలని, జాక్, సిన్హా, రావ్— హోటల్ డైనింగ్ హాలులో 'టీ'కి కలుసుకున్నాము. ఆ పూట అన్ని కబుర్లూ హైజాకింగ్ గురించే! టీ అయినాక అందరూ రెస్ట్ తీసుకోవటానికి తమ తమ రూమ్స్‌కి వెళ్ళిపోయారు. జాక్ కూడా వెళ్ళబోతుంటే ఆపాను నేను... ఆశ్చర్యంగా చూస్తూ తిరిగి కూర్చున్నాడు.

మంద్రస్వరాన అన్నాను "జాక్, ఏ ప్రశ్నకి జవాబు సిద్ధమయింది... యస్!"

జాక్ ఉత్సాహానికి అంతులేదు. "మోహనా, డార్లింగ్, యు విల్ బి సో హాపి!" అంటూ చేతులు పట్టుకు ఊపేశాడు. వారిస్తున్నా వినకుండా వెయిటర్‌ని పిలిచి "షాంపేన్"కి ఆర్డరిచ్చాడు—"ఇది సెలబ్రేట్ చేసుకోవలసిన సందర్భం" అంటూ.

"తిరిగి బొంబాయి వెళ్ళాకగానీ జవాబియ్యనన్నావు, బాగా ఆలోచించుకున్నావా మోహనా?" అంతలోనే సందేహంగా అడిగాడు.

"మనస్ఫూర్తిగా ప్రేమించిన వ్యక్తి తిరస్కరిస్తే కలిగే ఫలితాన్ని కళ్ళారా చూశాను జాక్! ప్రేమింపబడటానికి మించిన అదృష్టం లేదని గ్రహించాను! అన్నిటికీ మించి, జాక్, నీ మనసూ తెలుసుకున్నాను!"

"ఇదంతా ఎలా... ఎలా జరిగింది మోహనా?" ఆశ్చర్యంగా అడిగాను.

"ఆకాశవీధిలోని అనుభవం వల్ల!"